గంగుల కమలాకర్‌తో మాట్లాడుతున్న మాజీ మంత్రి కేటీఆర్, పక్కన కొప్పుల ఈశ్వర్

గంగుల లక్ష్మీనర్సమ్మకు ఘన నివాళి

కార్పొరేషన్, అక్టోబర్ 24: కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ మాతృమూర్తి లక్ష్మీనర్సమ్మ ఇటీవల మృతిచెందగా, గురువారం బీఆర్ఎస్ నాయకులు, ప్రముఖులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మీనర్సమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

లక్ష్మీనర్సమ్మ చిత్రపటానికి నమస్కరిస్తున్న ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, సంజయ్ కల్వకుంట్ల

వసతి గృహాల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ పమేలా సత్పతి

కలెక్టరేట్, అక్టోబర్ 24: ప్రభుత్వ వసతి గృహాల నిర్వహణలో అధికారులు, పర్యవేక్షకులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. నగరంలోని బాలసదనం, సఖీసదన్, శిశుగృహ కేంద్రాలను గురువారం ఆమె తనిఖీ చేశారు. ఆయా హాస్టళ్లలో రికార్డులను పరిశీలించారు. పిల్లలు, శిశువులు, వర్కింగ్ ఉమెన్స్ వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, హాస్టళ్లలో ఉండే వారి వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. శిశు గృహలో అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. బాలసదనం నిర్వహణ కోసం నూతన భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట ఆయాశాఖల అధికారులు ఉన్నారు.

'మహిళా శక్తి' క్యాంటీన్‌ను ప్రారంభించాలి

కలెక్టరేట్ ఆవరణలో మహిళాశక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు సిద్ధం చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె క్యాంటీన్ నిర్మాణ పనులను పరిశీలించారు. క్యాంటీన్‌లో ప్లాస్టరింగ్ పనులు, గోడలపై వేసిన చిత్రాలు వీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. గోడచిత్రాలకు తుది మెరుగులపై చిత్రకారులకు అవగాహన కల్పించారు. ఇక్కడ డీఆర్డీవో శ్రీధర్, అధికారులు ఉన్నారు.

విద్యార్థులకు అవగాహన

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 24: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో రొమ్ము కాన్సర్‌పై ప్రతిమ దవాఖాన ప్రొఫెసర్ గీతారెడ్డి అవగాహన కల్పించారు. మహిళలు ఎక్కువగా రొమ్ము క్యాన్సర్‌తో బాధపడుతున్నారని, అవగాహనతో ఇలాంటి వ్యాధులు దరిచేరకుండా చర్యలు తీసుకోవచ్చన్నారు. ఇక్కడ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వరలక్ష్మి ఉన్నారు.

ఈజీఎస్ గ్రామసభలు

కరీంనగర్ రూరల్, అక్టోబర్ 24: చెర్ల భూత్కూర్, నల్లగుంటపల్లి గ్రామాల్లో గురువారం ఈజీఎస్ గ్రామసభలు నిర్వహించారు. గ్రామ అవసరాలు, అభివృద్ధికి అనుగుణంగా పనులు చేపట్టి.. కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎంపీడీవో సంజీవరావు, ఏపీవో శోభరాణి సూచించారు. ఇక్కడ టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ దబ్బెట రమణారెడ్డి, కారోబార్ ఆశోక్, తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

సైదాపూర్, అక్టోబర్24: మండలంలోని ఆకునూర్ ఉన్నత పాఠశాలకు కొత్తగా వచ్చిన మాథ్స్ టీచర్ చిరంజీవి, ఎస్‌జీటీ అంజలిని హెచ్ఎం రామస్వామి, సీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మాండ్ల భాస్కర్ గురువారం సన్మానించారు. విద్యార్థులకు చక్కగా బోధన చేసి మంచి పేరు సాధించుకోవాలని వారు సూచించారు.

విజయవంతం చేయాలి

వీణవంక, అక్టోబర్ 24: ఎస్సీ వర్గీకరణను అమలు చేయకుండా జాప్యం చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి వైఖరికి నిరసనగా జగిత్యాల జిల్లాలో ఈ నెల 27న నిర్వహించనున్న మాదిగల ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు కోరారు. మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో గురువారం ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు మోరె అరుణ్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఇక్కడ లో జిల్లా ప్రధాన కార్యదర్శి దేవునూరి రవీందర్, ఎంఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబాల మధునయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కండె మహేందర్, ఎంఎస్పీ మండలాధ్యక్షుడు పర్లపెల్లి తిరుపతి, నేతలు అంతడుపుల సమ్మయ్య, అంబాల మల్లేశ్, తదితరులు ఉన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

హుజూరాబాద్ టౌన్, అక్టోబర్24: పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో మాలల మహా పాదయాత్ర కరపత్రాన్ని రాష్ట్ర నాయకులు మేడి అంజయ్య, వెన్న రాజు గురువారం ఆవిష్కరించారు. ఈ పాదయాత్ర అక్టోబర్ 25న భద్రాచలంలో ప్రారంభమై నవంబర్ 1న హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభతో ముగుస్తుందని తెలిపారు. ఇక్కడ సొల్లు బాబు, తొగరు స్వామి, పసుల స్వామి, కోడం నర్సింగం, కర్రె తిరుపతి, జూపాక నరసింహం, బందెల హరీశ్, సొల్లు దశరథం, శ్రీనివాస్, శ్రీనివాస్ ఉన్నారు.

ఆర్టీఏ ఉద్యోగుల్లో భయంభయం!

తిమ్మాపూర్‌లోని ఆర్టీఏ కార్యాలయం

● పండుగ పూట ఉత్కంఠ ● ఏం జరుగుతుందోనని టెన్షన్?

తిమ్మాపూర్, అక్టోబర్ 24: రవాణా శాఖలో థర్డ్ పార్టీ ప్రైవేటు సంస్థ ద్వారా కాంట్రాక్ట్ పద్ధతిన పని చేస్తున్న టెక్నికల్ సపోర్టు ఇంజినీర్లపై రాష్ట్ర ప్రభుత్వం వేటు వేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నది. ఉమ్మడి జిల్లా లో అన్ని రవాణా శాఖ కార్యాలయాల్లో కలిసి 9 మంది పని చేస్తుండగా, ఇందులో హుజూరాబాద్ ఆర్టీవో కార్యాలయంలో పని చేస్తున్న టెక్నికల్ సపోర్టు ఇంజినీర్‌పై వేటు పడింది. అయితే, రాష్ట్ర వ్యాప్తంగా 17మందిని ప్రభుత్వం ఒకేసారి ఇటీవలే సస్పెండ్ చేసింది. ఈ వేటు మరికొంత మందిపై పడుతుందనే రూమర్లు రావడంతో ఉమ్మడి జిల్లాలో పనిచేస్తున్న మిగతా ఉద్యోగుల్లో ఉత్కంఠ, భయం నెలకొన్నది.

విజిలెన్స్ విచారణ

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నంబర్ల కేటాయింపులో రాష్ట్రస్థాయిలో రూ.కోట్ల అవినీతి జరిగిందని ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలో విజిలెన్స్ విచారణ చేసిన ప్రభుత్వం.. అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న వారిపై వేటు వేసింది. మరింత మందిపై వేటుకు రంగం సిద్ధమైనట్లు సమాచారం. అయితే, ఒక సీఎంఎస్ అనే సంస్థ ద్వారా నియామకమై కేవలం టెక్నికల్ సపోర్టర్లుగా ఉన్న చిన్నపాటి ఉద్యోగులమైన తమతో రూ.కోట్ల అవినీతి ఎలా సాధ్యమౌతుందని ఉమ్మడి జిల్లాలో పని చేస్తున్న ఓ టెక్నికల్ సపోర్టు ఆందోళన వ్యక్తం చేశారు. కాగా, ఇప్పటి వరకు జరిగిన సస్పెన్షన్ ఆర్డర్‌లో మాత్రం అధికారులు ఎందుకు సస్పెండ్ చేస్తున్నారో సరైన కారణం చూపడం లేదు.

రాష్ట్రస్థాయిలోనే సస్పెన్షన్లు

రవాణా శాఖ కార్యాలయాల్లో టెక్నికల్ సపోర్టర్లుగా ఉన్న వారిపై విచారణ, సస్పెన్షన్ అంతా రాష్ట్రస్థాయిలోనే జరుగుతున్నది. ఎవరిని సస్పెండ్ చేస్తారో కూడా తెలియదు. అవినీతి ఆరోపణలు ఉన్నాయనే అభియోగాలపై హుజూరాబాద్ ఉద్యోగిని ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. మరింత మంది ఉన్నారనే సమాచారం తెలియదు.

-పెద్దింటి పురుషోత్తం, డీటీసీ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా

భూమి రిజిస్ట్రేషన్ చేయవద్దు

● మందు డబ్బాలతో కొడుకుల గొడవ

ఇల్లందకుంట అక్టోబర్ 24: తమ తండ్రి పేరిట ఉన్న భూమిని చిన్న కుమారుడికి రిజిస్ట్రేషన్ చేయవద్దంటూ.. మిగతా ఇద్దరు కొడుకులు మందుడబ్బాలతో తహసీల్ కార్యాలయానికి వచ్చి గొడవపడ్డారు. వివరాల ప్రకారం.. శ్రీరాంలపల్లికి చెందిన అంబికుంట రాములుకు ముగ్గురు కుమారులు, ఇద్దరు బిడ్డలు. రాములుకు 19.8ఎకరాల భూమి ఉన్నది. పెద్ద కొడుకు శ్రీనివాస్, రెండో కొడుకు సంజీవరావు, చిన్న కొడుకు తిరుపతికి తలా ఆరెకరాల చొప్పున గతంలో భూమిపంచాడు. అయితే తనవద్ద ఉన్న మిగతా 1.08ఎకరాల భూమిని చిన్న కొడుకు తిరుపతికి రిజిస్ట్రేషన్ చేయడానికి స్లాట్ బుక్‌చేశాడు. గురువారం రిజిస్ట్రేషన్ చేయించడానికి తహసీల్ కార్యాలయానికి వచ్చాడు. ఈ విషయం తెలుసుకున్న పెద్ద, రెండో కుమారులు శ్రీనివాస్, సంజీవరావు మందు డబ్బాలను వెంట తీసుకొని తహసీల్ కార్యాలయానికి వచ్చారు. తన తండ్రికి ఉన్న భూమిని ముగ్గురికి రిజిస్ట్రేషన్ చేయాలని.. లేదంటే రిజిస్ట్రేషన్ ఆపివేయాలని తహసీల్దార్ రాణి వద్ద గొడవకుదిగారు. దీంతో తహసీల్దార్ రిజిస్ట్రేషన్ చేయకుండా పోలీసులకు సమాచారం అందించారు. తండ్రీకొడుకులను పోలీసులు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

ఇష్టం లేని పెండ్లి చేశారని..

● యువకుడి ఆత్మహత్య

గంగాధర, అక్టోబర్ 24: తనకు ఇష్టంలేని పెండ్లి చేశారని ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల వివరాల ప్రకారం.. నారాయణపూర్ గ్రామానికి చెందిన చింతలతదేవు మహేశ్(29)కు గత ఆరు నెలల క్రితం వివాహమైంది. తనకు ఇష్టం లేని పెండ్లి చేశారని తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. ఈ క్రమంలో ఇంట్లో ఎవరూలేని సమయంలో రాడ్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. బాధిత కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేందర్‌రెడ్డి తెలిపారు.

రైతుల ప్రయోజనాలే ముఖ్యం

● ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ● పలు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మానకొండూర్: మంజంపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

తిమ్మాపూర్ రూరల్, అక్టోబర్ 24: రైతులకు అండగా ఉంటూ.. వారికి అన్నివిధా లా ప్రయోజనాలు చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యమని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. గొల్లపల్లి, నేదునూరు, లక్ష్మీదేవిపల్లి, వచ్చునూరు, రాంహనుమాన్‌నగర్, జూగుండ్ల గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గ్రురువారం ఆయన ప్రారంభించారు. రైతులు ధాన్యాన్ని విక్రయించుకునేందుకు ఇబ్బందిపడకూడదనే ఉద్దేశంతో ఊరూరా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇక్కడ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణగౌడ్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి అనిల్, శ్రీనివాస్‌రావు, తదితరులు ఉన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

మానకొండూర్, అక్టోబర్ 24: వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు. మానకొండూర్‌లోని ఏఎంసీ, ముంజంపల్లి, కెల్లేడు, పోచంపల్లి, రంగసేట, మద్దికుంట, పచ్చునూర్, ఊటూర్, వేగురుపల్లి, లక్ష్మీపూర్, వెల్ది గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను గురువారం ఆయన ప్రారంభించారు. ఇక్కడ తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీవో వరలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ మర్రి ఓదెలు, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్‌రెడ్డి, మానకొండూర్ పీఏసీఎస్ చైర్మన్ నల్ల గోవిందరెడ్డి, వైస్ చైర్మన్ పంజాల శ్రీనివాస్‌గౌడ్, ఐకేపీ ఏపీఎంలు నిరంజన్, సంతోష్‌రావు, సీసీ జ్యోతి, పార్టీ మండలాధ్యక్షుడు నందగిరి రవి, పీఏసీఎస్, ఏఎంసీ డైరెక్టర్లు, నాయకులు, తదితరులు ఉన్నారు.

కబడ్డీ పోటీల విజేత వివేకానంద

కొత్తపల్లి, అక్టోబర్ 24: శాతవాహన విశ్వవిద్యాలయ కబడ్డీ పోటీల్లో విజేతగా స్థానిక వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాల జట్టు నిలిచింది. యూనివర్సిటీ క్రీడామైదానంలో నిర్వహించిన పోటీల్లో 38జట్లు పోటీపడ్డారు. ఫైనల్ పోరులో వివేకానంద జట్టు ఎస్ఆర్ఆర్ డిగ్రీ, పీజీ కళాశాలల జట్టుపై విజయం సాధించిందని ఫిజికల్ డైరెక్టర్ పీ శ్రీనాథ్‌రెడ్డి తెలిపారు. క్రీడాకారులను కరస్పాండెంట్ ఆగంరావు, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అభినందించారు.

సర్టిఫికెట్లు నేరుగా పరిశీలించాలి

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 24: పట్టభద్రుల ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియలో భాగంగా ఆన్‌లైన్ ద్వారా ఫాం 18లో అప్‌లోడ్ చేసిన డాక్యుమెంట్లను సంబంధిత అధికారులు, బీఎల్‌వోలు నేరుగా పరిశీలించాలని అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ ఆధ్వర్యంలో చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు వివరించారు.

ఆక్రమణలు చేపడితే చర్యలు

కార్పొరేషన్, అక్టోబర్ 24: నగరంలో ఫుట్‌పాత్, రోడ్లను ఆక్రమించే వ్యాపారాలు సాగిస్తే చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ హెచ్చరించా రు. గురువారం సాయంత్రం నగరంలోని పలు ప్రాంతా ల్లో పర్యటించి, రోడ్డు ఆక్రమాదారులకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలోని వ్యాపారులు తమ పరిధి వరకు మాత్రమే సామగ్రి ఉంచుకోవాలని సూచించారు. ఫుట్‌పాత్‌లు, రోడ్లను ఆక్రమించి సామగ్రి పెడితే సీజ్ చేస్తామని హెచ్చరించారు.

నిషేధిత ప్లాస్టిక్ వినియోదారులకు జరిమానా

నిషేధించిన ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్న వ్యాపారులపై నగరపాలక అధికారులు గురువారం తనిఖీలు చేసి జరిమానాలు విధించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో గురువారం తనిఖీలు చేసి సుమారుగా రూ.40వేల వరకు జరిమానాలు విధించారు. ఇక్కడ పారిశుధ్య విభాగం అధికారి స్వామి ఉన్నారు.

'వికసిత్ భారత్ @ 2047'

కరపత్రం ఆవిష్కరిస్తున్న వీసీ, తదితరులు

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 24: శాతావాహన విశ్వవిద్యాలయం అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'వికసిత్ భారత్ @ 2047 ఇండియా విజన్ ఫర్ డెవలప్‌మెంట్' అనే అంశంపై వచ్చే ఏడాది ఫిబ్రవరి 4, 5 తేదీల్లో నిర్వహించే జాతీయ సెమినార్‌కు సంబంధించిన కరపత్రాన్ని శాతవాహన విశ్వవిద్యాలయం వీసీ కార్యాలయంలో ఉపకులపతి ప్రొఫెసర్ యూ ఉమేశ్‌కుమార్ ఆవిష్కరించారు. ఇక్కడ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వరప్రసాద్, సెమినార్ డైరెక్టర్ డాక్టర్ కే శ్రీవాణి, డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ సోషల్ సైన్సెస్ ప్రొఫెసర్ సూరేపెల్లి సుజాత, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహ్మద్ జాఫర్ జరీ, డాక్టర్ కే పద్మావతి, డాక్టర్ అబ్రహం బాకీ, డాక్టర్ ఉమేరాబేగం, డాక్టర్ నజీముద్దీన్ మునావర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

వీసీని కలిసిన ఎన్జీవో బాధ్యులు

ఎస్యూ వైస్ ఛాన్స్‌లర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ ఉమేశ్‌కుమార్‌ను న్యూ జనరేషన్ పబ్లిక్ సర్వీస్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ బాధ్యులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఇక్కడ లింగంపల్లి రమేశ్, పడాల ప్రసాద్, వెంకట్ స్వామి, బాలకృష్ణ, ఓంకార్, నరేశ్, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రవణ్ ఉన్నారు.

క్రీడల్లోనూ రాణించాలి

గంగాధర, అక్టోబర్ 24: విద్యార్థులు, యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పుట్కం రవీంద్రనాథ్ ఠాగూర్ సూచించారు. గురువారం మండల కేంద్రానికి చెందిన రుద్రాక్ష హరికిషన్ స్థానిక వాలీబాల్ క్రీడాకారులకు వాలీబాల్ కిట్‌ను అందజేశారు. ఇక్కడ క్రీడాకారులు పులిచెర్ల శశికిరణ్, వెంకటేశ్, మధు, నరేశ్, మహిపాల్, కిరణ్, అనిల్, సురేశ్ ఉన్నారు.

పాఠశాలల్లో ప్రగతి పెంచాలి

కరీంనగర్ రూరల్, అక్టోబర్ 24: మండలంలోని పాఠశాలల్లో ప్రగతిని పెంచేందుకు కృషి చేస్తానని ఎంఈవో కాసుల రవీందర్ పేర్కొన్నారు. గురువారం కరీంనగర్ మండల విద్యాధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు, పాఠశాలల ప్రగతికి కలెక్టర్ ఆదేశాల మేరకు స్నేహిత కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కలెక్టర్ చొరవతో ఉన్నత పాఠశాలలో 884 మంది విద్యార్థులకు ఉచితంగా షూలు పంపిణీ చేయడంతో వారి తల్లిదండ్రులు సంతృప్తి చెందారన్నారు.

వృద్ధాశ్రమం సందర్శన

కలెక్టరేట్, అక్టోబర్24: కార్ఖానగడ్డలో గల ప్రభుత్వ వృద్ధుల, దివ్యాంగుల ఆశ్రమం, స్వధార్ హోమ్‌ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే వెంకటేశ్ గురువారం సందర్శించారు. వృద్ధులు, దివ్యాంగులతో కొద్దిసేపు ముచ్చటించారు. వారికి అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు.

కుట్టు మిషన్ పంపిణీ

విద్యానగర్, అక్టోబర్ 24: రాఘవపూర్‌కు చెందిన నిరుపేద మహిళ వాణికి జిల్లా ఆర్యవైశ్య మహాసభ సేవాదళ్ అధ్యక్షుడు ఎలగందుల మునీందర్-సంధ్యారాణి తన పుట్టిన రోజు సందర్భంగా గురువారం కుట్టు మిషన్ వితరణ చేశారు. ఈ సందర్భంగా మహిళా సంఘం అధ్యక్షురాలు చకిలం స్వప్న మాట్లాడుతూ, మునీందర్ పుట్టినరోజు సందర్భంగా కుట్టుమిషన్ ఇచ్చి వారికి జీవనోపాధి కల్పించడం సంతోషకరమన్నారు.

ఆయిల్‌పామ్ సాగుపై శిక్షణ

చొప్పదండి, అక్టోబర్24: కాట్నల్లిలో మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో గురువారం ఆయిల్‌పామ్ సాగుపై శిక్షణ ఇచ్చారు. ఆయిల్‌పామ్ సాగు గురించి ఉద్యానవన అధికారి రోహిత్ వివరించారు. ఇక్క ఏవో వంశీకృష్ణ, శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

ఎల్ ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మాట్లాడుతున్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి

కార్పొరేషన్, అక్టోబర్ 24: ప్రభుత్వం ఇచ్చిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కార అవకాశాన్ని సుడా పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి సూచించారు. గురువారం స్థానిక ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న కాలంలో ఎల్ఆర్ఎస్, లేఅవుట్ అనుమతులు ఉన్నవాటికి మాత్రమే నిర్మాణ అనుమతులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఎల్ఆర్ఎస్‌లో దరఖాస్తు చేసుకున్న యజమాన్యులందరూ రెగ్యులర్ చేసుకొవాలని కోరారు. సుడా పరిధిలో 21వేల మేరకు దరఖాస్తులు ఉన్నాయని, వీటిలో 20వేల దరఖాస్తులు పెండింగ్‌లోనే ఉన్నాయని తెలిపారు. సుడా పరిధిలో రూపొందిస్తున్న మాస్టర్ ప్లాన్‌ను వచ్చే డిసెంబర్ నాటికి అమలులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అంగరిక టౌన్ షిప్‌లో సుమారు ₹20కోట్లతో త్వరలో నే అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. పలు అభివృద్ధి పనుల కోసం ₹3కోట్లతో టెండర్లు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇక్కడ నాయకులు కుర్ర పోచయ్య, గుండాటి శ్రీనివాస్‌రెడ్డి, దండి రవీందర్, షబానా, కవిత, తిరుమల, తదితరులు ఉన్నారు.

28న ఎస్సారార్‌లో ఉద్యోగ మేళా

కమాన్‌చౌరస్తా, అక్టోబర్24: ఎస్సారార్ కళాశాల తెలంగాణ స్కిల్స్, నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో ఈ నెల 28న ఉద్యోగమేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారత్ ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్స్ సహకారంతో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిగ్రీ లేదా ఇంటర్ పాసైన అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో సోమవారం ఉదయం 10గంటలకు కళాశాలలో నిర్వహించే మేళాకు హాజరుకావాలని సూచించారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

గంగాధర, అక్టోబర్ 24: విద్యార్థులు, యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పుట్కం రవీంద్రనాథ్ ఠాగూర్ సూచించారు. గురువారం మండల కేంద్రానికి చెందిన రుద్రాక్ష హరికిషన్ స్థానిక వాలీబాల్ క్రీడాకారులకు వాలీబాల్ కిట్‌ను అందజేశారు. ఇక్కడ క్రీడాకారులు శశికిరణ్, వెంకటేశ్, మధు, నరేశ్, మహిపాల్, కిరణ్, అనిల్, సురేశ్ ఉన్నారు.

కబడ్డీ పోటీల విజేతగా వివేకానంద కళాశాల

కొత్తపల్లి, అక్టోబర్ 24: శాతవాహన విశ్వవిద్యాలయ కబడ్డీ పోటీల్లో విజేతగా స్థానిక వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాల జట్టు నిలిచింది. యూనివర్సిటీ క్రీడామైదానంలో నిర్వహించిన పోటీల్లో 38జట్లు పోటీపడ్డారు. ఫైనల్ పోరులో వివేకానంద, ఎస్ఆర్ఆర్ డిగ్రీ పీజీ కళాశాలల తలపడగా, వివేకానంద జట్టు 28-19తేడాతో విజయం సాధించిందని ఫిజికల్ డైరెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి తెలిపారు. క్రీడాకారులను కరస్పాండెంట్ వీ ఆగంరావు, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అభినందించారు.

సర్టిఫికెట్లు నేరుగా పరిశీలించాలి

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 24: పట్టభద్రుల ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియలో భాగంగా ఆన్‌లైన్ ద్వారా ఫాం18లో అప్‌లోడ్ చేసిన డాక్యుమెంట్లను అధికారులు, బీఎల్‌వోలు నేరుగా పరిశీలించాలని అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ ఆధ్వర్యంలో చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యాలయాలకు రావాలని చెప్పడంతో పట్టబద్రులు ఇబ్బంది పడడమేకాక, ఆన్‌లైన్ ప్రక్రియ ఉద్దేశాన్ని దెబ్బతీసినట్టు అవుతుందని విన్నవించారు. ఈ మేరకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు వివరించారు.

'ఓపెన్ హౌస్'కు విశేష స్పందన

ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్న ఏసీపీ శ్రీనివాస్ జీ

హుజూరాబాద్ టౌన్, అక్టోబర్ 24: పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా హుజూరాబాద్ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని పట్టణంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో గురువారం నిర్వహించారు. ఆయుధాల పని తీరు, రిసెప్షనిస్ట్ వ్యవస్థ, సెక్షన్లు, షీ టీమ్ సేవలు, సైబర్ మోసాలను విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ జీ మాట్లాడుతూ, గంజాయి, మత్తు పదార్థాలకు యువత వ్యసనాలకు బానిసై జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. అనంతరం షీటీం ఏర్పాటై పదేండ్లు పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేసి మహిళా పోలీసులకు శుభాకాంక్షలు తెలిపారు. ఫ్రెండ్లీ పోలీసింగ్, సమస్యలు వస్తే ఎవరిని సంప్రదించాలో గురించి పోలీసులు చక్కగా వివరించారని విద్యార్థులు తెలిపారు. ఇక్కడ హుజురాబాద్ టౌన్ సీఐ తిరుమలగౌడ్, జమ్మికుంట సీఐ వరగంటి రవి, యాంటీనార్కోటిక్, సైబర్, ఉమెన్ పీఎస్ సీఐలు శరిలాల్, సునీల్, శ్రీలత ఉన్నారు.

జూడోలో ఒలింపిక్ స్థాయికి ఎదగాలి

కొత్తపల్లి, అక్టోబర్24: జూడోలో ఒలింపిక్ స్థాయికి ఎదగాలని రాష్ట్ర జూడో సంఘం ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్ధన్‌రెడ్డి అన్నారు. జార్ఖండ్ రాష్ట్రం గిరిధిలో జరిగిన సీబీఎస్ ఈ నేషనల్ జూడో చాంపియన్‌షిప్‌లో బంగారు పతకం సాధించిన వివేకానంద రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థిని తేజవర్షిణిని గురువారం పాఠశాలలో అభినందించారు. ఇక్కడ పాఠశాల చైర్మన్ పోల్సాని సుధాకర్‌రావు, అకాడమిక్ డైరెక్టర్ లలిత కుమారి, ప్రిన్సిపాల్ రేణుక